వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 04 సెప్టెంబర్ 2025

## నారపురెడ్డి పల్లెలో 2.70 లక్షలు పలికిన గణేష్ లడ్డు

**రాజంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రోజురోజుకు గణేష్ లడ్డూల వేలంపాట ఆసక్తిగా మారుతుంది. రాజంపేట మండలంలో మేక వారి పల్లెలో 2.30 లక్షల పలికిన గణేశుడులడ్డు రికార్డ్ తాజాగా బుధవారం జరిగిన లడ్డు వేలంపాటలో నారపరెడ్డి పల్లిలో ఏకంగా 2.70 లక్షలు పలికింది. నారపరెడ్డి పల్లెలో లడ్డూల వేలంపాట పోటాపోటీగా జరిగింది. ఈ వేలం పాటలో రాజంపేట మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు పిండిబోయిన రాము యాదవ్ కుటుంబ సభ్యులు 2.70 లక్షలు వేలం పాట పడి గణేష్ లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం లడ్డును తలపై పెట్టుకుని గ్రామోత్సవంలో ఊరంతా తిరిగారు. వినాయకుని లడ్డు ప్రసాదాన్ని ప్రజలకు పంచిపెట్టారు.





## బోధనేతర కార్యక్రమాల వద్దు, బోధనే ముద్దు

### నూతన మూల్యాంకన విధానం రద్దుచేసి పాత పద్దతినే కొనసాగించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

**పీలేరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

ఉపాధ్యా యులకు బోధనేతర కార్యక్ర మాల బాధ్యతలను తప్పించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి గుర్రం మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ లోకనాథ రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం పీలేరు మండలంలో పలు పాఠశాలల్లో జరిగిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను పలు రకాల యాప్లు, ఆన్లైన్ పనులు, శిక్షణా తరగతు లంటూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర బైలా కమిటి కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, ప్రచార కమిటి కన్వీనర్ డాక్టర్ జనార్ధన రెడ్డి లు మాట్లాడుతూ నూతనంగా ప్రవేశ పెట్టిన మూల్యాంకన పత్రాలు ఉపాధ్యాయులకు అగ్ని పరీక్షగా మారాయన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించి పాత పద్ధతిని కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి అరవ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ ప్రకటిం చాలని, మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ది.మహేశ్వర్ రెడ్డి, బి.జగన్ మోహన్ రెడ్డి, లీ.లోకనాథ రెడ్డి, డాక్టర్ జనార్ధన రెడ్డి, అరవ వేణుగోపాల్ రెడ్డి, కొల్లు భాస్కర్ రెడ్డి, బాలా వెంకటరమణ, తీ.చంద్రశేఖర్ రెడ్డి,జయరాం నాయక్,కంభం బాలకృష్ణ రెడ్డి,వంకిరెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ లేక ప్రయాణికులకు ఇబ్బందులు

### బస్సు వస్తే,పరుగో పరుగో

**సిద్ధవటం సెప్టెంబర్,3 ప్రభాతవార్త**

ఒకప్పుడు జిల్లా కేంద్రం గా ఉన్న సిద్ధవటం బస్టాండులో ప్రయాణికులకు తల దాచుకోవడానికి బస్సు షెల్టర్ లేక ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు ఎండ గాలి వానకు రోడ్డు మీదే కాపలా కాస్తు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం ఎదురు చూస్తూ రోడ్డు మీదే పడి గాపులు కాస్తున్నారు మండల కేంద్రమైన సిద్ధవటం లో పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ స్కూళ్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు విద్యార్థులకు ప్రయాణికులకు బస్టాండ్లో బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు తప్పడం లేదు వివిధ గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు మీద పడి గాపులు కాస్తు బస్సు వస్తే పరుగులు పెట్టి బస్సు ఎక్కుతున్నారు వృద్ధులు వయోవృద్ధులు విద్యార్థినిల కు బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు మారిన ప్రయాణికుల తలరాతలు మారలేదు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ చూపి మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ లో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని అటు విద్యార్థులు వయోవృద్ధులు గ్రామస్తులు పేర్కొన్నారు.



# అర్జీల పరిష్కారం పై నిర్లక్ష్యం తగదు

### అధికారులు అంకిత భావంతో పనిచేయండి ... భాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో విధులు నిర్వర్తించాలి..!.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి





**కడప కలెక్టరేట్, సెప్టెంబర్ 3 : ప్రభాతవార్త**

అర్జీదారులు, ఫిర్యాదుదారుల పట్ల భాధ్యతాయుతంగా, సహనంతో,సానుకూల దృక్పథంలో స్పందించ గలిగినపుడే.. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరని,ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతా యుతంగా వారి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో వచ్చిన ఫిర్యాదుల పెండెన్సీపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసి వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ లతో కలిసి ఆయా డివిజన్ల ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబందిత శాఖల జిల్లా అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోందన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వ సేవలు, రెవెన్యూ అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులుఅందుతున్నాయని.. వచ్చిన ఫిర్యాదులకు సరైన పరిష్కార నివేదికలు కూడా అందడం లేదన్నారు. సంబందిత మండల తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల పట్ల విచారణ జరగాలన్నారు. పరిష్కార నివేదిక అందివ్వడంలో పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు సరైన,సూటి సమాధానం ఇవ్వాలన్నారు. తద్వారా అర్జీ దారునికి సంతృప్తి స్థాయిలో పరిష్కారం అందే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ఈ విషయం లో జిల్లా శాఖాధిపతులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలనన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారి వారి కార్యాలయ వ్యవస్థను అందుకు అనుగుణంగా సిద్ధం చేసుకుని నిర్ణీత గడువు లోపల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత తో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సత్ఫలితాలు లభిస్తుందన్నారు. అనంతరం.. ఆయా శాఖల వారీగా ఫిర్యాదుల పెండింగ్ పై సమీక్షించి పూర్ పర్ఫార్మెన్స్ రికార్డు నమోదైన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని శాఖలల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదుకు వచ్చే నెల లోపు "0" స్థాయిలోకి వచ్చేలా పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే..శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయి అధికారులతో ప్రతివారం, జిల్లా స్థాయిలో 15 రోజులకు ఒకసారి పెండెన్సీని పూరించేందుకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధి నిర్వహణ లో వర్చువల్ గవర్నెన్స్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి విజిట్ కు వెళ్లేముందు ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని, అవసరమనుకున్న చోట ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలని తద్వారా.. మంచి ఫలితాలను అందుకోగలం అన్నారు. జిల్లా యొక్క జిఎస్ డిపి ప్రమాణాలను పెంచే విధంగా అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల పరంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం.. పబ్లిక్ గ్రీవిన్స్ రీ అడ్రసల్ సిస్టమ్ లో భాగంగా శాఖల వారీగా చేపట్టవాల్సిన కార్యక్రమాల ప్రణాళికలు, కర్తవ్యాల గురించి.. పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా జేసీ క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో నాలుగు అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ల ఆర్ డి ఓ లు, తహసీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలకే పరిమితమైన బిడ్జి నిర్మాణం

**పెనగలూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

మండలంలో కొండూరు పంచాయతిలోని తిరునంపల్లె వాసులు వర్షాకాలంలో మండల కేంద్రానికి రావాలంటే నానా అవస్థలు పడవలసి ఉంటుంది. నిత్యం మండలంతో అనుసంధానం అయి ఉన్న మారుమూల ప్రాంతంలో ఉన్న కొండూరు పంచాయతిలోని ఉన్న పల్లె ప్రజలు వైద్యం కోసం రావాలన్నా, పిల్లలు చదువులు కోసం రావాలన్నా, రైతులు వారి పొలాల్లో పనులు చేసుకోవడానికి రావాలన్నా, నిత్యవసర సరుకులు కొనుగోలు చేయాలన్నా ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. ఎన్నో దశాబ్దాలుగా రాజకీయ వాగ్దానాలకే పరిమితం చేశారు గాని ఎన్ని ప్రభుత్వాలు మారినా గుంజనేరు పైన వంతెన నిర్మాణం తీరని కలగానే మిగిలిపోతుందని పల్లె వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ద్విచక్రవాహనాలు వచ్చేటందుకు వీలుగా తిరుణంపల్లి గ్రామస్థులు వారి యొక్క సొంత నిధులతో మట్టి, రాళ్లు తోలించుకున్నారు. సోమశిల వెనుక జలాలు తీవ్రత కాస్త పెరిగితే ఆ మట్టి కూడా కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా పార్టీలకతీతంగా పెద్ద స్థాయి నాయకులు అందరూ స్పందించి ప్రభుత్వంతో వంతెన నిర్మిస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు. స్థానిక శాసన సభ్యులు శ్రీధర్ దీనిపైన వెంటనే స్పందించి అసెంబ్లీ లో మాట్లాడి సంబంధిత మంత్రులతో మాట్లాడి త్వరగా గుంజనేరుపై వంతెన నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## దోమకాటు ఆరోగ్యానికి హానికరం

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్

**పులివెందుల, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త:**

దోమకాటు ఆరోగ్యానికి హానికరమని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మినీ సచివాలయంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని,ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకో వాలన్నారు . ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్డు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు, బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు ఫ్రైడేడ్రైడే ప్రాముఖ్యత తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంతి కుమార్ సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్.ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్

## వినాయకుని వద్ద సామూహిక కుంకుమార్చన





**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 03 ప్రభాతవార్త :**

వినాయక చవితి పురస్కరించుకొని పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునండి స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం వినాయకుని టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్రెడ్డి, మిత్తి కాయల వెంకటరమణ, మన్యం సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కె, ప్రసాద్,కె, రాదయ్య తో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఉత్సవ కమిటీ సభ్యులు కె,వి సుబ్బారావు సగల సురేష్ బాబు, ద్నోతం శెట్టి జయ కుమార్, ఇమ్మడి చెట్టి చంద్రశేఖర్, మేడ శేఖర్, వైభవ్ ప్రసాద్, దర్శి సుమన్ సముద్రాల సురేష్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు సాధర్వంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువా పూలమాలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. అనంతరం పలువురికి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ ప్రాంత ప్రజలందరికీ వినాయకుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు, బద్వేల్ పట్టణంలో అనేక చోట్ల వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి గతంలో ఎన్నడూ లేని విధంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు,ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు, వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి వినాయకుని వద్ద పలువురు భక్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు,

# విష(ఆ)హారం

- ఆహార పదార్థాల్లో విపరీతంగా రసాయనాల వినియోగం
- రోగాలకు గురవుతున్న వినియోగదారులు
- తనిఖీలు చేయని ఆరోగ్యశాఖ అధికారులు
- ఎగ్ఫ్రైడ్..చైనీస్ ఫుడ్స్పై యువత మొగ్గు

**రామసముద్రం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బస్టాండ్లలో రోడ్ల పక్కన...అక్కడక్కడ తోపుడుబండ్లు...చిన్న చిన్న గుడారాల్లో... చైనీస్ ఫుడ్స్...గోబి మంజూరి...పానీపూరి...కట్లెట్..ఎగ్ఫ్రైడ్ రైస్..గోబిరైస్ వంటి బోర్డులు కనిపిస్తూ సువాసనలతో గుమగుమలాడుతుంటాయి. అటుగా వెలుతున్న పాదచారులు, వాహనదారులకు అక్కడే ఆగి ఆరగించాలనిపిస్తుంటాయి. వాటిలో విషపూరితమైన మందులను వాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కొల్లగొడుతున్నారన్న విషయం చాలా మందికి తెలియకపోవచ్చు. మోసాల్లో ఎన్నో రకాల వస్తువుల రూపంలో కొన్ని మోసాలు జరుగుతుంటే, మరికొన్ని మాయమాటలతో మోసాలు జరుగుతుంటాయి. ధనర్జానే ధ్యేయంగా పెట్టుకొన్న కొందరు వ్యాపారులు నిత్యం మనం వినియోగించే తినుబండరాలను సైతం కల్తీ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. ఇవేమి తెలియని వినియోగదారులు రుచిమాటున కల్తీ రసాయానాలను తిని ఆనారోగ్యానికి గురవుతున్నారు. ఇటీవల నూతనంగా రోడ్లు, బస్టాండుల్లో వెలుస్తున్న హోటళ్ళు, బేకరీలు, టిఫిన్ సెంటర్లు, ఫాస్టుపుడ్ సెంటర్లు ఒక్కటేమిటి ఆకలిగొన్న జనాన్ని ఊరించేలా మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని సంస్థలు ప్రజాసేవ మాటేమిటో గాని తినుబండరాలను రురి, శుచి, సువాసన కోసం తినుబండారాలను సైతం కల్తీ చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నాయి. వీటిలో సూపర్మార్కెట్ల వద్ద నుంచి మాంస విక్రయ హోటళ్ళు వరకు అన్నింటిలో విషపూరిత రసాయనాలు వినియోగిస్తున్నట్లు ఇటీవల వీటిపై ఆధ్యయనం చేసిన పలు సంస్థలు గుట్టు విప్పాయి. ముక్యంగా సూపర్ మార్కెట్లతో పాటు బేకరి, ఫాస్టుపుడ్లలో అధికంగా వీటిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అంతేకాదు తినుబండారాలను పాడవకుండా వీటిలో మిథైల్, పారాజెన , ప్రొఫిల్, బుటిల్, ఇథైల్ పారబెల్ వంటి రసాయనాలను వినియోగిస్తున్నారు. రుచి, శుచి, వాసన కోసం వీటిని వినియోగిస్తుండగా, రుచి కోసం వీటిని తిన్నా వినియోగదారులు తమకు తెలియకుండానే ఆనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని హోటళ్ళలో మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్లో ఉంచి మరుసటి రోజు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ఇలాంటి ఆహార నిబద్దతలు పాటించని వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని ప్రజా ఆరోగ్యాలను కాపాడాల్సిందిగా పలువురు కోరుతున్నారు.



రోడ్డుపై తయారు చేస్తున్న ఎగ్ఫ్రైడ్ రైస్

## పులివెందులలో ముగిసిన జగన్ పర్యటన

**పులివెందుల, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :**

పులివెందుల నియోజక వర్గంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటన బుధవారం ముగిసింది. తన తండ్రి 16వ వర్ధంతి సందర్భంగా పులివెందులకు వచ్చిన వైఎస్ జగన్ మొదటిరోజు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రెండో రోజు ఇడుపులపాయ కు వెళ్లి తన తండ్రి సమాధికి నివాళులర్పించారు. అలాగే తాళ్లపల్లి గ్రామంలో ఉల్లి పంటను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నాడు. అనంతరం నల్లపురెడ్డి పల్లెలో కూటమి పాలన గురించి విమర్శించారు. అంబకపల్లి గంగమ్మ కుంట లోని కృష్ణా జలాలకు హారతి ఇచ్చి , క్యాంపు కార్యాలయానికి వచ్చి రాత్రి వరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. మూడో రోజు బుధవారం ఉదయం తన నివాసం వద్దా పలువురు ముఖ్య నేతలు ఆయన కలిసి సమస్యలు వివరించారు. హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష, శాసన సభ్యుడు అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు వీడ్కోలు పలికారు.



హెలిప్యాడ్ వద్ద జగన్ కు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



తొండూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :

తొండూరు గ్రామంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మొదటి స్థానం పొందిన భవితకు రూ4000,రెండవ స్థానం పొందిన జస్వంత్‌కు రూ.3500 తృతీయ స్థానము పొందిన వేద వికాస్ రెడ్డిలకు దీనబంధు వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి అందచేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి తెలిపారు. జనార్ధన్ రెడ్డి ఆదర్శంగా తీసుకుని దాతలు ప్రోత్సాహక బహుమతులు అందించి పిల్లలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. దాతను పాఠశాల బృందం శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసుకుంటే రైతులు ప్రభుత్వ పథకాలకు అర్హులు



మైదుకూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:

మండలంలోని విశ్వనాధపురం మరియు అక్కులాయ పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పంటలు సాగు చేసే ప్రతి ఒక్క రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రాబోయే కాలంలో పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులు అవుతారని కాబట్టి తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పంట నమోదు వారి బాధ్యతగా తీసుకొవాలని సూచించారు. పంట నమోదు కొరకు రైతులు వారి 1బి,ఆధార్ కార్డుల జిరాక్స్ లు మరియు మొబైల్ నెంబర్ ను తీసుకొని వారి సచివాలయం వద్ద ఉన్న రైతు సేవ కేంద్రం లేదా వ్యవసాయ కార్యాలయం సంప్రదించాలని తెలియచేశారు. అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకాలకు ఏ విధంగా అర్హులు అవుతారు లేదా అనర్హులవుతారు అనే అంశాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఆయా గ్రామాలలో సాగు చేసే వివిధ రకాల పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సందీప్ కుమార్, పకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి చతుష్టార్చనం.

తంబళ్లపల్లె సెప్టెంబర్ 3 ప్రభాతవార్త ః.

మండలంలోని కోసువారిపల్లె లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాల అనంతరం యాగశాల, చతుష్టార్చనం, పవిత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి, స్నాపన తిరుమంజనం, పూర్ణాహుతి కార్యక్రమాలు టిటిడి ఆగమ సలహాదారు ఆచార్య కె శ్రీనివాస ఆచార్యులు, ఆచార్య కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ స్వామి, మధు స్వాములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారి దుష్యంత కుమార్, కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది నగేష్, భక్తులు పాల్గొన్నారు.

## చేపల అభివృద్ధికి అధ్యయనం

తంబళ్లపల్లె సెప్టెంబర్ 3 ప్రభాతవార్త ః



నియోజకవర్గంలోని పెద్దేరు ప్రాజెక్టు లో చేపల అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలపై అధ్యయనం చేస్తున్నట్లు మత్స్య శాఖ అభివృద్ధి అధికారి నరేంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, ఫిష్ రీ అసిస్టెంట్ అనితలతో కలిసి ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో ఇప్పటికే చేపల అభివృద్ధి గణనీయంగా పెరగడంతో పాటు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలలోని మత్స్యకారుల కమిటీ కి జీవనాధారంగా నిలిచినట్లు అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు పరిధిలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం తో పాటు విస్తృతంగా చేపల పెంపకం యూనిట్లు ఏర్పాటుతో ప్రాజెక్ట్ అభివృద్ధి చెంది స్థానికులకు జీవనోపాధి లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ పెద్దేరు ప్రాజెక్టులో మత్స్యశాఖ అభివృద్ధి పనులు తోబాటు స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడానికి తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచనల మేరకు ప్రాజెక్ట్ ఆయకట్టు సభ్యులు, రైతుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వారి వెంట ప్రాజెక్ట్ లస్కర్ శ్రీనివాసులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ఎరువు దుకాణాలను తనిఖీలు

ముద్దనూరు. సెప్టెంబర్ 03. ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎరువు దుకాణాలను బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ ఎం శివన్న మరియు ఎఫ్ఆర్‌వోజే మురళీకృష్ణ, ఏవో వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల పలు రికార్డులను పరిశీలించి ఎరువుల గోడౌన్ లోని ఎరువులను పరిశీలించి రైతులకు విక్రయించిన ప్రతి వస్తువుకు నగదు బిల్లు అందించాలని డీలర్లకు సూచించారు. కాలం చెల్లిన ఎరువులు పురుగుమందులను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. మండల రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం రైతులకు సరిపడినంత యూరియా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్సు పోలీసు సిబ్బంది టిప్పు సుల్తాన్ డీలర్లు పాల్గొన్నారు.

## మదనపల్లె లో అమానుష ఘటన

మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.



వ్యాపారిపై పెట్రోల్ పోసి తగలబెట్టిన విషాదకర సంఘటన బుధవారం మదనపల్లిలో చోటుచేసుకుంది. తీవ్ర గాయపడిన వ్యాపారం మదనపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. మదనపల్లెలో బుధవారం వెలుగు చూసిన అమానుష ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. బాధితుని కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బి.కే పల్లి వైఎస్ఆర్ కాలనీ లో నివాసముంటున్న రమేష్ నాయక్ స్థానికంగా ఉంటున్న మహబూబ్ బాష చెందిన ఇంటిని అద్దెకు తీసుకుని గత ఐదేళ్లుగా చిల్లర దుకాణం, జిరాక్స్ సెంటర్ నిర్వహించుకుంటున్నాడు. మహబూబ్ బాషాతో అస్థి తగాదాలు ఉన్న ఖాలేషా, ఖాదర్ బాషాలు మరికొంతమందిని వెంటబెట్టుకుని వచ్చి చిల్లర దుకాణం షెట్టర్ ను పగల గోడుతుండగా రమేష్ నాయక్ అడ్డుకున్నాడు. దీంతో రెచ్చిపోయిన ఉన్మాదులు వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను రమేష్ నాయక్ పోసి నిప్పంటించి పరారయ్యారు. మంటల్లో చిక్కుకుని కేకలు పెడుతున్న బాధితున్ని కుటుంబీకులు మంటలు ఆర్పి, స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కోతుల బెడద నుంచి కాపాడాలి..

సుండుపల్లె, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని పత్తి వాండ్ల పల్లె రైతుల పంటలను కోతుల బెడద నుంచి కాపాడాలని, రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు తక్షణం స్పందించి తక్షణ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన వంకాయ పంటను, వేరుశెనగ తదితర పంటలను కోతులు పీకేసి నష్టం కలుగజేస్తున్నాయి రైతులు లబోదిబో అంటున్నారని ఆయన తెలిపారు. పత్తివాండ్లపల్లె సమీపంలో మామిడి తోటల లందు సుమారు 50 కోతుల గుంపు నివాసం ఏర్పాటు చేసుకొని రైతులకు చుక్కలు చూపిస్తున్నాయని, పంటలను కోతుల బారినుండి కాపాడుకోలేక పోతున్నారని, తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

## 12వ పిఆర్సి కమిటీని వెంటనే అమలు చేయాలి

సుండుపల్లె, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:



ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సిని ఏర్పాటు చేసి ఐఆర్ ను ప్రకటించాలని ఎస్టియు సీనియర్ నాయకులు ఎన్. రవీంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సుండుపల్లి, తిమ్మసముద్రం, మడితాడు, రాయవరం క్లస్టర్ పరిధిలోనీ పాఠశాలలో సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి ఏర్పాటులో ఇప్పటికే 25 నెలలు ఆలస్యం అయిందని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మైనార్టీ కో కన్వీనర్ అరిపుల్లా, జిల్లా నాయకులు గణపతి నాయక్, భీమ్లా నాయక్, ఇస్మాయిల్, ఆంజనేయులు, ప్రసాద్ రెడ్డి, సిపిఎస్ కన్వీనర్ అంజద్ బాషా, నదీమ్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా సిద్ధారెడ్డి

పెద్దమండెం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని పాప పెళ్లి పంచాయితీ గూడ్స్ వారి పల్లె ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న రెడ్డి వారి సిద్ధారెడ్డి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినట్లు ఎంఈఓ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు పెద్దమండెం మండలం నుంచి వత్స స్థాయిగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపీ కావడం గర్వంగా ఉందని అన్నారు జిల్లా నుండి సుమారు 78 మంది ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డు ఎంపికైనట్లు తెలిపారు సిద్ధారెడ్డి 2000 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి 25 సంవత్సరాల పాటు బి కొత్తకోట కురవలకోట శాంతిపురం పెద్దమండెంలలో విధులు నిర్వహించారు అని తెలిపారు ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనందుకు మండల స్థాయి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన అన్నారు.

## అవినీతిపై చర్చించేందుకు సిద్ధం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని వైసిపి నాయకుల అవినీతికి అడ్డు చెప్పడంతోనే తనపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని ఎవరు అవినీతి పరులు బ్లాక్ మై లైఫ్ ఎవరనేది తేల్చేందుకు చర్చకు సిద్ధమని టిడిపి కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి బుధవారం సరిగ్గా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దీన్ చేసిన ఆరోపణలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపాలిటీలో వైసిపి నాయకులు అభివృద్ధి పనుల పేరుతో అవినీతిని అడ్డుకున్నందుకే తనపై వ్యక్తిగత విమర్శలు చేశారని విమర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా గతం గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. తాను ఖాజాను ఎక్కడ బ్లాక్ మెయిల్ చేశానో స్పష్టం చేయాలన్నారు. బ్లాక్ మెయిల్ చేసే సంస్కృతి వైస్ చైర్మన్ ఖాజా దని తనది కాదన్నారు. తన నుండి సాయం పొందిన ఖాజా తనపై బ్లాక్ మెయిల్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి నిరోధకులు వైసిపి నాయకులు అని తమ కాదన్నారు. అభివృద్ధి పేరుతో అవినీతి చేశారని విమర్శించారు. తనపై చేసిన ఆరోపణలపై స్థానిక శివాలయం కూడలిలో చర్చించేందుకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తలారి రమేష్ షేక్ నూరి పల్లా సురేష్ పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీని బలోపేతం చేయాలి

సుండుపల్లె, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్ తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డి ఆదేశానుసారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు .ప్రతి నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి బూత్ కమిటీలను అలాగే మండల స్థాయి బూత్ కమిటీలను అందరం కలిసి త్వరగా పూర్తిచేసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మనమందరం బలోపేతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్, సంతోష్ రెడ్డి, పెద్దినేని కాలువ ఉపసర్పంచ్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఎదుగుదలలోనే ఉపాధ్యాయుడి విజయం దాగి ఉంది



గాలివీడు, సెప్టెంబర్ 3(ప్రభాతవార్త):

విద్యార్థులు అత్యుత్తమ నైపుణ్యాలతో చదువులో రాణించి, ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఉపాధ్యాయుడు తన వృత్తిలో విజయం సాధించినట్లని ఎంఈఓ-1 పి.నాగరాజు పేర్కొన్నారు. బుధవారం గోరాన్‌చెరువు గ్రామంలోని దాసరివాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన సీనియర్ ఉపాధ్యాయుడు చిన్నకోట్ల రమణను పాఠశాల ఉపాధ్యాయులు దివ్యాంజనమ్మ, ఉలసల నాగరాజుల ఆధ్వర్యంలో సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-1 మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని ఎంతో మంది విద్యార్థుల తలరాతలు మార్చగల శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శ్రీనివాసులు, ఎగువగొట్టివీడు హైస్కూల్ హెచ్ఎం సదాశివారెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, వివిధ సంఘాల నాయకులు, సీనియర్ ఉపాధ్యాయులు, దాసరివాండ్లపల్లె ప్రజలు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు..

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

కడప బాలాజీనగర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గన్నేపాటి మల్లేసు సతీమణి సుజాతమ్మ పార్థివా దేహాని మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా నివాళులు అర్పించారు. మల్లేసు కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆరిఫుల్లాతో పాటు షేక్ ముక్తియార్, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మహమ్మద్ షా వున్నారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ

కెవిపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

వైఎస్సార్సీపీ నాయకులపై టీడీపీ నాయకుల దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురు గాయపడ్డ సంఘటన బుధవారం మండలంలోని నూతనకాల్వ పంచాయతీ కామిరెడ్డిగారిపల్లెలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. కామిరెడ్డిగారిపల్లెకు చెందిన అబ్బవరం సత్యంరెడ్డి (63)కు చెందిన భూమిలో ఉన్న రాతి కూసాలను బుధవారం అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రామిరెడ్డి, ఆనందరెడ్డి, దేవేంద్రరెడ్డి, సందీప్ రెడ్డి రాతి కూసాలు విరగొట్టారు. దీనిపై ప్రశ్నించిన వైఎస్సార్సీపీకి చెందిన సత్యంరెడ్డి తోపాటు కంభం కొండారెడ్డి (61), కామిరెడ్డి వెంకటరమణారెడ్డి (42)లను కొడవలి, రాళ్లు, కర్రలతో దాడి చేశారు. టీడీపీ నాయకుల దాడిలో గాయపడ్డ ముగ్గురిని చికిత్సనిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడు సత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిన్నరెడ్డెప్ప తెలిపారు.

## రైతులకు ఎరువుల కొరత రానివ్వం

### వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



ఎరువుల దుకాణంలో పరిశీలిస్తున్న ఏఓ

రైతులకు ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు (డిఏపి) కొరత రానివ్వమని వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, క్రిమి సంహారక మందులకు సంబంధించి ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని డీలర్లకు సూచించినట్లు తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. డిఏపి బ్లాక్‌మార్కెట్‌కు తరలకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు స్టాక్ ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. అనంతరం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లిలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొంటామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలు కూడా అర్హులైన రైతులందరికి అందజేస్తామన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడి పొందేందుకు పలు సూచనలు ఇచ్చామన్నారు. వ్యవసాయ భూములు సారవంతంగా ఉన్నప్పుడే అధిక దిగుబడి ఇస్తుందన్నారు. పంటమార్పిడి పద్ధతిని కూడా ప్రతి రైతు పాటించాలన్నారు.

## పనిభారం తగ్గించాలి

### ఏపి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

మున్సిపాలిటిలో దిన దినాభివృద్ధి చెందుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని బుధవారం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలోమున్సిపల్ కార్యాలయం వద్ద వర్కర్స్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటిలో కార్మికుల సంఖ్యను పెంచి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పనిచేసున్న పారిశుద్ధ్య కార్మికులు తక్కువ సంఖ్యలో ఉండడంతో, వారిపై అధిక పనిభారం పడుతోందన్నారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దెబ్బతింటోందన్నారు. మున్సిపాలిటిలో 35వార్డులకు గాను వార్డుకు 15మంది కార్మికులు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించేవరకు దశలవారి ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్ష,కార్యదర్శులు మస్తాన్, చలపతినాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి దేవా, తిరుమల, నాగరాజు, లక్ష్మిదేవి, దుర్గమ్మ, సుజాత, సుగుణ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ భూమిని కాపాడండి

### సబ్‌కలెక్టర్‌కు బహుజన యువసేన అధ్యక్షులు విన్నపం




వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీ భూమిని కాపాడడంలో నిర్లక్ష్యం వహించి అవినీతికి పాల్పడిన అధికారులపైచర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్‌కు బుధవారం బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ విన్నవించారు. మదనపల్లె రూరల్ మండలం తట్టివారిపల్లె సర్వేనెంబర్ 88, 89, 91ల్లోని గ్రామ పంచాయితీకి చెందిన భూమిని కాపాడటానికి నిర్లక్ష్యంతో వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో గ్రామ ప్రజల ప్రయోజనం కోసం దివంగత డి.వెంకటరమణ, తాయారమ్మలు పై సర్వేనెంబర్లలోని గ్రామ పంచాయితీకి భూమిని దానంగా ఇచ్చారు. పంచాయితీ అధికారులు తమ నిర్లక్ష్యం కారణంగా ఆభూమి ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణ చేసుకొని ఇతరులకు అమ్మివేసినట్లు పేర్కొన్నారు. ఇలా దానంచేసిన భూమిని అధికారుల నిర్లక్ష్యంతో ఇతరుల చేతుల్లో అన్యాక్రాంతం కావడంపై ఫిర్యాదు చేశాడు. కావున సంబంధిత అధికారులు భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరిక్రిష్ణ, జిలానిబాష, శ్రీనివాసులు, శశికుమార్, వినయ్, ఉదయ్‌కుమార్, సాయికిరణ్, జగదీష్, బాలక్రిష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

## నేత్రదానంకు ధాతలు ముందుకు రావాలి

మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.



నేత్ర ధానం చేయటానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మదనపల్లె ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి అన్నారు. నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు నేత్రదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరి మాట్లాడుతూ మరణానంతరం తమ కళ్ళు దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తులకు ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందన్నారు. నేత్రదానం ద్వారా ఓ ఇద్దరికి చూపునిచ్చే మహా భాగ్యం కలుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహన కలిగి, తమ మరణానంతరం కూడా ఈ లోకాన్ని చూడగలిగే గొప్ప అవకాశాన్ని కన్నుల ద్వారా మరొకరికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఆప్తాలమిక్ టెక్నీషియన్ ఆజాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ శిక్షణా తరగతులు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :

ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు "ఇన్నర్ ఇంజనీరింగ్" పేరుతో యోగ శిక్షణా తరగతులు కడప తిరుపతి రోడ్డులోని కెమిస్ట్ భవన్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాచీన యోగశాస్త్రాల సారం ఈ ఇన్నర్ ఇంజనీరింగ్ యోగ అని దీని సాధన ద్వారా మానవుని శారీరరక మానసిక రుగ్మతలు తొలగిపోయి సంపూర్ణ శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9381214456

## పంచాయతీపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి

పీలేరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న డిపిఓ రాధమ్మ

పీలేరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని తీరు మార్చుకోవాలని డీపీవో రాధమ్మ అన్నారు. పీలేరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు రోజులకు ఒక సారి వీధిలోకి వెళ్లి తడిపొడి చెత్తను సేకరించాలని ఆమె స్పష్టం చేశారు. పీలేరు వీధుల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలే కనబడుతున్నాయి. పారిశుద్ధ్య పనులను నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనారోగ్యం భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డీపీవో సూచించారు. వీధుల్లో చెత్త సేకరణ ఉపకరణాలను మంజూరుకు చర్యలు తీసుకుంటామని, అవసరం మేరకు గ్రీన్ అంబాజిడర్లను నియమించుకోవాలని డీపీవో చెప్పారు. గత ఈఓ గురు మోహన్ పంచాయతీకి సంబంధించిన ఖర్చులను తగ్గించారని తెలిపారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జానపాటి వెంకటరామయ్య పార్థివ దేహానికి శ్రద్ధాంజలి

సిద్ధవటం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:



అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి సీనియర్ నేత జానపాటి వెంకట రామయ్యాపార్థీవ దేహానికి టిడిపి నేత ఎమ్మెల్సీ రామచంద్రయ్య శ్రద్ధాంజలి ఘటించారు మండలంలోని మాధవరం1 గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత జానపాటి వెంకట్రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం తన స్వగృహంలో శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రయ్య మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం ఆయన చేసిన కృషి మరవలేని విషయమని ఆయనతో నాకున్న స్నేహం మరవలేని విషయమని, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఎమ్మెల్సీ రామచంద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య టిడిపి యువ నాయకుడు దారపునేని రాజానాయుడురాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్,యాదవ్ కూటమి నేతలు శ్రీకాంత్, బండి ఓబులేసు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన ప్రభుత్వ భూమి స్వాధీనం



సంబేపల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:

సంబేపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీ బుర్రవాండ్ల పల్లెలో సర్వే నెంబర్ 162/5 లోని కొంత ప్రభుత్వ భూమి ( గుట్ట )ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించాడని ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదును అందుకున్న సంబేపల్లి ఎమ్మార్వో అధికారులకు సంబంధిత భూమిని సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మార్వో ఆదేశాలతో గురువారం రెవెన్యూ సిబ్బంది వీఆర్వో ,సర్వేయర్ సంబంధిత అధికారులు కబ్జాకు గురైన స్థలానికి వెళ్లి సర్వే చేయగా ప్రభుత్వ భూమిగా తేలినది. ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి, సదరు భూమి ని ఎవరైనా ఆక్రమించిన,అక్రమ కట్టాల నిర్మించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఎస్సారైటి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :



మండలంలోని లింగాపురం గ్రామంలోని సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ టాప్ ఎడ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీటెక్ ఫైనల్ ఇయర్ అన్ని బ్రాంచుల వారికి సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సి ఎస్ ఈ బ్రాంచ్ నందు 1.బి. వెంకట శ్రావణి 2. డి.శ్రేయ 3. ఆర్. చైతన్య లక్ష్మి 4. కె. ఎం. జాఫర్ 5. ఏ. గురు జోష్ణ, ఈసిఈ నందు 1. ఎన్. శాలిని 2. ఏ. తేజున్నిస 3.సి. మోహన్ కృష్ణ ఈఈఈ నందు 1.సి. ఈశ్వర్ రెడ్డి2.ఎస్. మహమ్మద్ అన్సర్ మొత్తం పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి బుధవారం తెలిపారు. ఎంపికైన వారికి మూడు నెలలు శిక్షణ అనంతరం ఏడాదికి మూడు నుండి నాలుగు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఓ సునీల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి మరియు హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు అభినందించారు.

## వర్క్ ప్లేస్ - స్ట్రాంగ్ వర్క్ ఫోర్స్ పేరుతో ఇంటరాక్టివ్ టాక్




ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :

మండలంలోని గోపవరం వెటర్నరీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సేఫ్ వర్క్ ప్లేస్ స్ట్రాంగ్ వర్క్ ఫోర్స్ అనే థీమ్ పై మహిళా బోధన, బోధనేతర సిబ్బందితో ఇంటరాక్టివ్ టాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోష్ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, ఉద్యోగ స్థలంలో గౌరవం, భద్రత అవసరమని తెలియజేశారు. మహిళా సిబ్బంది చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకుంటూ, హరాస్మెంట్ రహిత వాతావరణం కోసం తమ కట్టుబాటును ప్రదర్శించారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా వెంకట సాయి రామ్

మైదుకూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:



మైదుకూరు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా పుట్టా వెంకట సాయిరామ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా(ఎస్ ఎస్ ఆర్), ఉపాధ్యక్షులు: మాలపాటి అభిరామ్, తులసి సత్యసాయి, గుమ్మిడాల వైకుంఠ వాసు, ప్రధాన కార్యదర్శి కోట యశ్వంత్ రాజ్, ఉప కార్యదర్శి కందుకూరి రాఘవేంద్ర, మల్లెముల వెంకట హరిప్రసాద్, దర్శి సాయి ప్రశాంత్, కోశాధికారి భూపాలం ఉపేంద్ర బాబు, ఉప కోశాధికారి ఇమ్మిడి శెట్టి ప్రశాంత్, దరిశ వెంకట అన్వేష్, కలువ సుమన్, వారిని బుధవారం సాయంత్రం నంద్యాల రోడ్డు అమ్మవారి శాల యందు ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం వేదికపై ప్రమాణ స్వీకారం అనంతరం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి రైతులను దోచుకుంటున్నారు

## కలెక్టర్ నిర్ణయించిన ధర అమలు కావడం లేదు... సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

**రాజంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలో బొప్పా రైతులను దళారులు దోచుకుంటున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ నిర్ణయించిన ధర కూడా అమలు కావడం లేదు. ఇలాగైతే రైతులు తీవ్రంగా నష్టపోతారు. రైతులను ఆదుకోకపోతే వారికి ఆత్మహత్యలే శరణ్యమని రైతు సంఘం నాయకులు బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ భావనను కలిసి తమ గోడు వినిపించారు. దళారులపై కఠినా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు, మండలాల్లో బొప్పాయి రైతులు 15 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారని, కోడూరు లో బయట ప్రాంతాల నుంచి వచ్చిన, ఉత్తరాది వ్యాపారులు, స్థానిక మధ్య దళారులు సిండికేట్గామారి 16 రూపాయల నుండి, ఏడు రూపాయలకి, ధర తగ్గించారని వివరించారు. రైతుల ఆందోళనలతో, ఆగస్టు 1, జిల్లా కలెక్టర్ జోక్యంతో, సేట్లు, దళారులతో ,రైతులు నాయకులతో, కోడూరులో అనంతరాజుపే ట అగ్రికల్చర్ కాలేజీలో సమావేశమై, ఆగస్టు 5 వరకు, 9 రూపాయలు, ఆరో తేదీ నుంచి, పది రూపాయలు అమలు చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. ధర తగ్గించాలంటే తిరిగి సమావేశమై కలెక్టర్ నిర్ణయిస్తేనే ధర తగ్గించాలని హెచ్చరించారు, కానీ పది రోజులు మాత్రం, తొమ్మిది రూపాయలు అమ్మారు. తిరిగి పది రూపాయలతో కొనుగోలు చేయాల్సింది పోయి ఏడు రూపాయలకు ధర తగ్గించారని, సబ్ కలెక్టర్ దృష్టికి రైతు సంఘం సిఐటియు ధర్నా చేసి, వచ్చినప్పుడు తిరిగి సబ్ కలెక్టర్ ఆదేశాలతో పది రోజులు తొమ్మిది రూపాయలతో కొనుగోలు చేశారన్నారు. కానీ తిరిగి ఆగస్టు 26వ తేదీ నుండి బొప్పాయి ధర ఐదు రూపాయలకి తగ్గించేసారని, రైతులకు మండిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతారని, ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కనీసం రైతులు పెట్టిన పెట్టుబడి రావాలంటే కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయలు ధరతో కొనుగోలు చేసే విధంగా అమలు చేయాలని కోరారు. ఏడాది కష్టపడిన రైతు శ్రమ వృధా అవుతుందన్నారు. బొప్పాయి పంట అయిపోయిందని, పైఅధికారులుకు తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారని రైతు నాయకులు సబ్ కలెక్టర్ దృష్టి తీసుకెళ్లారు. 50 ఇంకా పంట ఉందని, మొదటి కోత ఇంకా చేయలేదని కొందరు, అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు, దసరా దీపావళి, నవంబర్ వరకు పంట కోతలు ఉంటాయని తెలిపారు. ధర తగ్గించి ఐదు రూపాయలు నిర్ణయించిన వారిపై చర్యలు తీసుకోవాలని తక్షణం గిట్టుబాటు ధర కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయల అమలు చేయించాలని కోరారు. 2019 వరకు వ్యాపారస్తులకు లైసెన్స్ విధానం ఉండేదని, కరోనాలో ఎత్తివేస్తారని, తిరిగి పునరుద్ధరించాలని, ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ కంట్రోల్లో దళారులు, వ్యాపారులు ఉండాలంటే తప్పనిసరి లైసెన్స్ విధానం అమలు చేయాలని కోరారు. 100 కేజీలు సూట్ పేరుతో, రైతులని దళారులు మోసం చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. బొప్పాయి లోడ్ కొనుగోలు ధర రసీదులు ఇప్పించాలని. కలెక్టర్ నిర్ణయించిన, ధర పైన అధికారులు చేత క్రాస్ చెక్ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, మామిడి పంటకు, ఉల్లిపాయకు, 12 రూపాయల లెక్కన ధర్ నిర్ణయించారని, బొప్పాయిని కూడా, 15 రూపాయలు నిర్ణయించి, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, దళారుల వ్యవ స్థ రద్దు చేయాలని ,డైరెక్ట్ గా ప్రభుత్వం కొనుగోలు చేయించి, బొప్పాయి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలో సమావేశపరిచి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేశామని, ఆగస్టు 15 వరకు, కొన్ని ఫిర్యాదులు వచ్చాయని, దాన్ని ఉపయోగించుకోవాలని రైతులు ఫిర్యాదు చేసిందాన్ని బట్టి చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్ రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, చిట్వేల్ మండల అధ్యక్షులు, ఏదోటి.ఆదినారాయణ, కొత్తపల్లి ఈశ్వరయ్య, వెంకటరమణ,హరి చరణ్ చౌదరి, కందుల. సుబ్రహ్మణ్యం నాయుడు, రైల్వే కోడూరు రైతు సంఘ నాయకులు, బి.శివకేశవరెడ్డి పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్న రైతు సంఘం నాయకులు

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టెన్యూర్)గా డి.వి.ఎస్.క్రిష్ణ

### (బద్వేలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో నియామకం)


**బద్వేలు లీగల్, సెప్టెంబరు 03 ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఉత్తర్వులు అనగా హోం (కోర్ట్స్.ఎ) డిపార్టుమెంటు తే.03-9-2025 నాటి జి.వో. ఆర్‌టి నెం.1423 మేరకు బద్వేలు కోర్టు కాంప్లెక్స్ నందు ప్రముఖ న్యాయవాది దివంగత డి.ఎ.కుమార్ కుమారుడు డి.వి.శివరామ క్రిష్ణ న్యాయవాదిగానూ, బద్వేలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగానూ కొనసాగుతూ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము బద్వేలు అడిషనల్ అసిస్టెంటు సెషన్స్ జడ్జి కోర్టు నందు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టెన్యూర్) గా నియామకం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అన్ని విధాల సహకరించినట్టి సహచర న్యాయవాదులకు, ఈ అవకాశం నాకు కల్పించినట్టి ప్రభుత్వానికి మనసా వాచా కర్మణా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని, నాకు ఈ అవకాశం కల్పించినందున నా యొక్క విద్యుక్త ధర్మమును తు.చ. తప్పకుండా క్రమశిక్షణ కలిగి నా విధులను కూడా నిర్వహించగలనని, ఇందుకు అందరూ సహకరించవలసినదిగా కోరడమైనది. ఈ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకము మూడు సంవత్సరముల పాటు కొనసాగుతుందని, ఈ గడువు కాలంలో ప్రభుత్వము తరుపున నా యొక్క విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పై అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ నా ఈ పదవికి న్యాయము చేకూర్చెదనని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆలయంలో సంప్పృష్టి కళ్యానోత్సవం

**రామసముద్రం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



రామసముద్రం మండలం ఎలావానెల్లూరు గ్రామ పంచాయతీ అనప్పల్లె కొత్తూరు గ్రామంలో వెలిసిన అతి పురాతన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ చెన్నరాయ స్వామి ఆలయంలో బుదవారం ఆలయ సంప్పృష్టి కళ్యానోత్స వం ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్ అర్చక బృందం అనిల్ స్వామి ఘనంగా నిర్వహించారు. బుదవారం ఉదయం ఆలయ శుద్ధి గణపతి పూజ, కళశారాధన ప్రాణాది దిశవాయవ్యాస హోమం, ప్రాణ ప్రతిష్ట హోమం, మహాపూర్ణాహుతి కుంభాభిషేకం, కళ్యాణోత్స వం కనులుపండువుగా నిర్వహించారు.స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సంప్పృష్టి, కళ్యానోత్స వం తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి కాక కర్ణాటక నుండి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు స్వామి దర్శనం కల్పించారు. ఈ మహోత్స వం తిలకించడానికి వచ్చిన భక్తులకు అనప్పల్లె కొత్తూరు గ్రామ పెద్దలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గొప్ప అన్నదానం నిర్వహించారు.

## మంత్రి లోకేష్ దృష్టికి ఒంటిమిట్ట ఎత్తిపోతల పథకం సమస్య

**ర్యాజంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవా ర్త**

ఒంటిమిట్ట మండలం సమస్యల పరిష్కారంపై నారా లోకేష్ ను కడప విమానాశ్రయంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య కలిసి వినతి పత్రం సమర్పించారు. సమస్యల పరిష్కారానికి తనను విజయవాడలో కలవాల్సిందిగా నారా లోకేష్ ఈ సందర్భంగా నరసయ్యకు సూచించడం జరిగింది. ఈరబిసిజన్ ముగియక మునుపే ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత పరిష్కార మార్గంగా ఇనుప గొట్టాలతో మూడు కిలోమీటర్లు మేర పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని ఇందుకుగాను టీటీడీ నుంచి నిధులు మంజూరు అయ్యేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని నారా లోకేష్ కి వివరించారు. సచివాలయానికి వచ్చి సమస్యల పరిష్కారాన్ని ముఖాముఖి చర్చించాలని లోకేష్ తెలిపినట్లు వెంకట నరసయ్య తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపిస్తూ మంత్రి నారా లోకేష్ స్పందించిన తీరు చిరస్మరణీయమని అన్నారు.



మంత్రి లోకేష్ కు సమస్యని వివరిస్తున్న వెంకట నరసయ్య

## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు




**లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్03, ప్రభాత వార్త**

విద్యార్థి దశలో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు ఏపీ మోడల్ స్కూల్లో ఫ్రెస్సెస్ డే నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎంఈఓ వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మాధ్యమికంలోనే భవిష్యత్తును ఎంపిక చేసుకొని కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు ఇంటర్మీడియట్ లోనే ఏం చదివినా అదే జీవితంలో నిలబడుతుందని డాక్టర్ ఇంజనీర్ ఐఏఎస్ ఐపీఎస్ మరెన్నో ఉన్నత పదవులు దృష్టిలో పెట్టుకొని చదువుకోవాలన్నారు ముఖ్యంగా మానవత విలువలతో చదువుకోవాలని 2013 వ సంవత్సరం నుంచి ఏపీ మోడల్ స్కూల్లో 10 ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆమె అభినందించారు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది మంచి ఉద్యోగాలు సంపాదించారని తెలిసిందన్నారు ప్రతి ఒక్కరూ బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మన ఊరికి మంచి పేరు తేవాలని ఆమె తెలియజేశారు సెప్టెంబర్ నుంచి బాగా చదివితే ఫిబ్రవరి నెలలో పరీక్షలు పూర్తయి అని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మనీ విశ్వనాథ్ వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్ సంబేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో మదనపల్లి విద్యార్థికి గోల్డ్ మెడల్




**మదనపల్లె క్రైమ్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త.**

రాష్ట్రస్థాయి రూప్ స్కిప్పింగ్ పోటీల్లో మదనపల్లికి చెందిన విద్యార్థిని సొరకాయల జోషిత బంగారు పథకాన్ని సాధించింది. 8 వ రాష్ట్రస్థాయి రూప్ స్కిప్పింగ్ పోటీలు నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న జోషిత అండర్ 12 విభాగంలో బంగారు పతకం సాధించింది. మదనపల్లి దీక్ష హైస్కూల్లో ఏడో తరగతి చదువుతున్న జోషిత గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఈ దారి గతి అంతే ప్రయాణికుల ఆవేదన



**సుండుపల్లె, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**

అధ్వాన దారిలో ప్రయాణం చేసేందుకు ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.మండల కేంద్రం నుండి పెద్ద బలిజ పల్లి , సామిసేనిగడ్డ కు వెళ్లే రహదారి గుంతల మయం అయ్యి వాహనదారులు ప్రతిరోజూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ రహదారిలో 5 గ్రామాల ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నారు . ప్రతి రోజూ ఈ రహదారిలో స్కూల్ బస్సులు, ఆటోలు మరియు ద్విచక్ర వాహనాలు అధికంగా తిరుగుతూ ఉంటాయి. ఇక వర్షం పడితే వర్షపు నీరు ఆ గుంతలలో నిల్వ ఉండి కనీసం నడిచి వెళ్లడానికి కూడా వీలు లేకుండా చాలా ఇబ్బందిగా ఉందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత మంది రాజకీయ నాయకులకు , అధికారులకు తెలియజేసిన ఈ రహదారి సమస్యను పట్టించుకునే వారే లేరని వాపోయారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, ఆ గ్రామల ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 7న అగస్త్యేశ్వరాలయం మూసివేత

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :**



ఈనెల 7 ఆదివారంగ్రహణం సందర్భంగా స్థానిక అగస్త్యేశ్వరాలయాన్ని గ్రహణ సమయం ముగిసే వరకు మూసి వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12:30 నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆలయాన్ని మూసి వేస్తున్నట్లు వివరించారు. సోమ వారం ఉదయం 6 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు పాటించాలి




**దువ్వూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**

రైతులు పంటలు సాగు చేసే సమయంలో ఆధునిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలు సాగు చేసే సమయంలో యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. పంట కాల పరిమితిలో 90 కేజీలు మాత్రమే యూరియా వాడాలని మిగతా కాంప్లెక్స్, పోటాష్ వంటి ఎరువులు వాడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కేవలం యూరియా వాడితే పంట దిగుబడి నాణ్యత తగ్గి ధర కూడా రాదన్నారు. అలాగే గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న, పసుపు, ఉల్లి తదితర పంటలను సాగు చేసిన రైతులకు తెగుళ్ల నివారణకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి ఎరువులు అందాలి : సబ్‌కలెక్టర్

**మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

వ్యవసాయ సాగు చేస్తున్న రైతులందరికి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లి రైతుబరోసా కేంద్రంలో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులందరికి అందజేయాలన్నారు. ఎరువుల కొరత రానివ్వకుండా ప్రభుత్వానికి ముందస్తుగా నివేధికలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను సూచించారు. అదేవిధంగా ఎరువుల దుకాణాల్లో కూడా రైతులకు మందులు పంపిణీ కూడా సక్రమంగా జరగాలన్నారు. అధికధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ప్రతి క్రిమిసంహారక మందులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలన్నారు. రూరల్ మండలంలో ఇప్పటికే 180టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. ప్రతిరోజూ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయసాగుకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

## ఘనంగా ఉరుసు మహోత్సవం

**సిద్దవటం సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన సిద్దవటం ఫత్తుమియా మస్జీద్ లో అసార్ ఏ షరీఫ్ లో భాగంగా బుధవారం రాత్రి ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ముత్తవల్లి సయ్యద్ అబ్దుల్ అజీస్ ఖాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త వస్తువిశేషాలను తిలకించేందుకు ప్రజల ఎదుట ప్రదర్శించడం జరిగిందన్నారు. అలాగే మహమ్మద్ ప్రవక్త కుమార్తె అయిషా, అల్లుడైనా హజరత్ అలీ, వారి మనవడు ఇమాం హుస్సేన్ కు సంభందించిన వస్తు విశేషాలు, మహబూబ్ శుభహాని వస్తు విశేషాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తవలి కుమారుడు నిజరే ఆలం ఖాద్రి, ఇమాం పీర్ బాషా ఖాద్రి, ముస్లిం సహోదరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఒంటిమిట్ట సీఐ బాబు ఆధ్వర్యంలో సిద్దవటం ఏఎస్ఐ బాబయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## మండల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలి


### రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 03( ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చమర్తి .జగన్మోహన్ రాజు రావడం జరిగింది. మండలాధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు ఆహ్వానం పలికారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలాభివృద్ధి సంక్షేమ అంశాలతో సమావేశం ప్రారంభంకావడం శుభసూచకాన్ని కలిగిస్తోంది. మండలాధ్యక్షురాలు లక్ష్మీదేవి, జడ్పిటిసి అడ్డలూరి. ముద్దుకృష్ణారెడ్డి, ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు మాట్లాడుతూ శాఖా పరంగా మండల సమస్యలు ఏవైనా ఉంటే తక్షణమే పరిష్కరించి మండలాభివృద్ధికి పూల బాటలు వేయాలన్నారు. మండల ప్రజలు తమ సమస్యలపరంగా కార్యాలయాలకు వచ్చినట్లయితే పలుమార్లు తిప్పించుకోకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించాడు. ముందుగా ఆయన మండల స్థాయి అధికారుల పనితీరుపై సమీక్షించాడు. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వానికి ప్రజలే వారధిగా నిలవాలని చెడ్డ పేరు తెచ్చే పరిస్థితులు అధికారులు ఎప్పటికీ తీసుకురావద్దన్నాడు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా అధికారుల వ్యవహరించాలన్నాడు. గ్రామీణ ప్రాంతాలు పచ్చ పచ్చగా ఉంటేనే పైన ప్రభుత్వం కూడా పచ్చగా ఉంటుందని తెలియజేశాడు. మాధవరం గ్రామస్తులకు ఇంటి పట్టాలు ఉన్నప్పటికీ ఇప్పటికి కూడా ఇంటి స్థలాలను చూపించకపోవడంపై రెవెన్యూ శాఖ అధికారులను ప్రశ్నించాడు. పంచాయతీ రాజ్ శాఖ విషయంలో ఎస్టిమేషన్లు పూర్తి చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు తెలిపాడు. శ్రీరామ ఎత్తిపోతల పథకం స్కీం కొరకు 12 కోట్ల నిధులను ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని అధికారులు తెలిపారు. ఒంటిమిట్ట మండల ప్రజానీకానికి రైతన్నలకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ప్రధాన ఆయువు పట్టని ఈ పథకం అమలు కోదండ రాముని ఆశీర్వాదాలతో సజావుగా జరిగినట్లయితే రైతాంగం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉంటుందని దీనిని అధిగమించేందుకు తాను ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమావేశంలో తెలిపాడు. అనంతరం జడ్పిటిసి సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం ఆంధ్ర భద్రాద్రి కావడం చేత ఎంతో పురాతన చరిత్రను సంతరించుకొని రాష్ట్ర ప్రజలతో కోదండరామస్వామి నీరాజనాలు అందుకుంటున్నాడని ఎంతో శుభ పరిణామం చెప్పవచ్చని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషికి కోదండరామస్వామి సహకారం అందించాలని తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్ననన్నాడు. మండలాభివృద్ధికి తనవంతుగా సహకారాన్ని పూర్తిగా అందిస్తానన్నాడు. అనంతరం సమావేశంలో రాజంపేట ఇంచార్జ్ మండల అభివృద్ధిపై చేయవలసిన కార్యక్రమాలపై చర్చించాడు. స్పష్టమైన సందేశాలు అధికారులకు ఇవ్వడం జరిగింది. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే మండల అభివృద్ధి సులభతరమవుతుందన్నాడు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలపై చర్చించాడు. ఈకార్యక్రమంలో మండల స్థాయి శాఖ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,ఇతరులు పాల్గొన్నారు.




## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**చిట్వేలి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

చిట్వేలి గ్రామంలో నిన్నటి రోజు నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,మండల జనసేన నాయకులు మాదాసు నరసింహాలు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట మరియు ముఖ్య అతిథులకు, జనసేన మరియు కూటమి నాయకులకు, ఆర్థిక తోడ్పాటు అందించిన వారికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా విధులు నిర్వహించిన సీఐ వెంకటేశ్వర్లుకు, ఎస్సై నవీన్ బాబు వారి సిబ్బందికి; మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వారం రోజులు పాటు శ్రమించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో కీలక పాత్ర పోషించిన కార్య నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.తమ నాయకుని ఆదేశాలను పాటిస్తూ,అన్ని వర్గాల వారిని కలుపుకొని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జనసేన ఇకపై ముందుంటుందన్నారు. త్వరలోనే చిట్వేలి కోడూరు రోడ్డు పనులు పూర్తవుతాయని వారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు శివ, మన్మధ,భరత్,పగడాల శివ,రియాజ్,తుపాకుల పెంచలయ్య, సుధీర్ రెడ్డి,సాయి,పసల శివ,పవన్ రాజు,విజయ్,చక్రి పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**చిట్వేలి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించి సేవలందిస్తానని టిడిపి నాయకులు, స్పెషల్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం కే ఎస్ అగ్రహారం తన ఇంటి వద్ద వివిధ సమస్యలపై వచ్చిన నాయకులతో, ప్రజలతో మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందించే విధంగా చూస్తామన్నారు. మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. పంచాయతీ ఎంపీటీసీ, సర్పంచులతో ఆయా గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు సుబ్రహ్మణ్యం రెడ్డి,తుంగా కోటేశ్వర నాయుడు, బండారు గుండయ్య, మాజీ సర్పంచ్ పెంచల్ రెడ్డి, రాజు కుంట చిన్నా రాయల్, సుబ్రమణ్యం,భాష, కరిముల్లా, వెంకటరమణారెడ్డి, తుంగా వెంకటేష్ నాయుడు, చిన్న, రాఘవ, శివ ప్రసాద్ రాజు, వరుణ్ కుమార్ రాజు,తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర ఉల్లాస్ పై శిక్షణ




**దువ్వూరు సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో మండలంలోని డ్వాక్రా మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం మరియు సంఖ్యా జ్ఞానం నేర్పించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. గ్రామంలో వేలి ముద్రలు లేకుండా ప్రతి ఒక్కరికి సంతకాలు చేసే విధంగా అక్షరాలు నేర్పించాలని అలాగే సంఖ్యల వివరాలను తెలియజేసే విధంగా చూడాలన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం అక్షరాస్యత పెంపొందించి నిరక్షరాస్యత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రమణయ్య, భాస్కర్ లు, ఏఓ వీరారెడ్డి, సూపర్వైజర్లు ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం వేణుగోపాల్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై దర్శనమి చ్చిన శ్రీరంగ నాథుడు

**పులివెందుల, సెప్టెంబర్ 3,ప్రభాత వార్త :**



అశ్వవాహనంపై శ్రీ రంగనాథుడు భక్తులకు దర్శనం ఇచ్చారు.పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో నూలుపూజ ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమయ్య పల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ, ధర్మకర్తలు, ఉభయ దారులు పాల్గొన్నారు.